## పీఆర్‌ఎల్‌ఐకి జాతీయ హోదా ప్రకటించాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

కొల్లా పుర్, మార్చి 30: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి శివ వర్మ డిమాండ్ చేశారు. ఆది వారం పట్టణం లోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తోందన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించలేకపోవడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు. వెంటనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతులైన మొక్కలు..



మార్చాలలో జాతీయ రహదారిపై ఎండిపోయిన మొక్కలు

కల్వకుర్తి రూరల్, మార్చి 30: కేసీఆర్ సర్కారు తెలంగాణను హరిత తెలంగాణగా తీర్చేందుకు గ్రామ గ్రామాన మొక్కలు నాటి పచ్చదనం పెంచింది. గ్రామాల్లో పలువురు రైతులు తమ పొలాల్లోని చెత్త చెదారాన్ని కాల్చడంతో రోడ్లపై నాటిన మొక్కల కు తాకడంతో అవి అగ్నికి ఆహుతులైయ్యాయి. మండలంలోని మార్చాల గేట్ సమీపంలో ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరు వైపు లా హరిత హారంలో నా టిన మొక్కలు ఎండి పోయి దర్శన మిస్తున్నాయి. అంతేకాకుండా గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలకు నీటిని ట్యాంకర్ ద్వారా సక్రమంగా అందించకపోవడంతో మొక్కలు ఎండి పోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఎండిన మొక్కలకు నీటిని అందించాలని అగ్నికి ఆహుతైన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## మహనీయుల జాతర గోడ పత్రిక విడుదల

కొల్లా పుర్ రూరల్ మార్చి 30: ఏప్రిల్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహా నీయుల జాతర వాల్ పోస్టర్‌ను బీఎస్పీ ఆధ్వర్యంలో కొల్లా పుర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియో జకవర్గ అధ్యక్షుడు కుర్మయ్య మాట్లాడుతూ.. నూటికి 93% శాతం ఉన్న బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా మహనీయుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75ఏండ్లు పూర్త వుతున్నా.. రిజర్వేషన్ నియో జకవర్గంలో తప్పా జనరల్ నియో జకవర్గంలో బహుజనులకు ప్రాతినిధ్యం పెద్దగా లేదని విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్ల తోపాటు రాష్ట్రంలో సీఎం - దేశంలో ప్రధాన మంత్రి పీటంపై బహుజనులు కూర్చుంటేనే బహుజనులకు అవసర మైన చట్టాలు, కేంద్రం-రాష్ట్ర బడ్జెట్‌లో అవసరమైనన్ని నిధులు వస్తాయని పేర్కొన్నారు.

అధికారం ఆధిపత్యం వర్గాల చేతుల్లో ఉన్నన్ని రోజులు బహుజనులు స్కీంల కోసమే వేచి చూడాలన్నారు. ఆధిపత్య వర్గాల నాయకులు ఏమో స్కాంలు చేస్తూ, అధికార మార్పిడి చేసుకుంటూ ఉంటారని దుయ్య బట్టారు. యూపీలో ఓట్లు మావి సీట్లు మీవా అన్న నినాదంతో బహుజనులు పాలకుల య్యారని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ ఉద్య మిస్తుందన్నారు. మహనీయుల జాతర సభకు బహుజనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంజి, కోశా ధికారి ప్రశాంత్, మండలా ధ్యక్షుడు బాలకృష్ణ, కోడేర్ మండ లాధ్య క్షులు దర్గాస్వామి, పాన్‌గల్ మండ లాధ్యక్షుడు హరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుమతుల ప్రదానం

బల్మూరు, మార్చి30: మండలంలోని పోలిశెట్టిపల్లిలో ఉగాది పండుగ సందర్భంగా మండల స్థాయి ఎద్దుల పోటీలను ఆదివారం నిర్వ హించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమ తులను అందజేశారు. ప్రథమ బహుమతి రూ. 25వేలు, ద్వితీయ రూ. 20వేలు, తృతీయ బహుమతి రూ. 15వేలు అంద జేశారు. వివిధ గ్రామాల నుంచి రైతులు, తదితరులు పోటీలను తిలకించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పోలిశెట్టిపల్లిలో వృషభ పోటీలు

## చర్చి రోడ్డు బాగు చేయరా?

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నాగ ర్ కర్నూల్ రూరల్, మార్చి 30: జిల్లా కేంద్రం నుంచి నల్ల వెల్లికి వెళ్లే రోడ్డు ఎస్‌బీఐ నుంచి మిషన్ కాంపౌండ్ వరకు రోడ్డు వెడల్పు చేసే దిశగా పాత రోడ్డును తీసేశారు. పాత రోడ్డు తీసేసి దాదాపు 16నెలలు కావస్తున్న తిరిగి రోడ్డు పనులు ప్రారంభించడం లేదు. గుంతలమయంగా మారడంతో పలు వాహన దారులు కింద పడి గాయాలపాల వుతున్నారు. ఈ రోడ్డు విషయంపై ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టిం చుకోక పోవడం లేదని కాలనీవాసులు చర్చించుకుం టున్నారు.

ఇక నైనా అధికారులు స్పందించి ప్రమా దాలు జరగకుండా వెంటనే రోడ్డు పనులు చేప ట్టాలని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ దాసరి నిరం జన్ యాదవ్, ఒక ప్రకటనలో కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**SPOKEN ENGLISH**

★ **Spoken English** for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చిఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. **Cell No.8187041458.**

NT-MBNR

**PLOT FOR SALE**

★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.

NT-337315

**అర్జెంటుగా కావలెను**

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.

NT-329238

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777748

# ప్రత్యేక పూజలు.. పంచాంగ శ్రవణం

- ఘనంగా విశ్వవాసునామ సంవత్సర వేడుకలు
- నూతన పంచాంగాన్ని వినిపించిన అర్చకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 30: నూతన తెలుగు సంవత్సరం విశ్వ వాసు పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదరాజన్‌చే పంచాంగ శ్రవణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని రాశుల వారికి ఆదాయం, వ్యయం వివరాలు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు రవిందర్, పుల్లయ్య, రాములు, రఘునం దన్‌గౌడ్, సూర్యకుమార్ ఉన్నారు.

***శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆయంలో***

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 30: జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణ ప్రజలకు పంచాంగాన్ని శ్రీ పాండురంగ శర్మచే వినిపించారు. కార్యక్రమానికి దైవ భక్తులు, వ్యాపా రస్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పంచాంగాన్ని శ్రద్ధగా విని తరించారు.

***కల్వకుర్తిలో..***

కల్వకుర్తి రూరల్, మార్చి 30: ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఆదివారం పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు తమ ఇళ్లను శుభ్రపరుచుకుని మామిడి ఆకులతో తమ ఇంటి గుమ్మాలను అలంకరించారు. అనంతరం పచ్చడిని దేవ తామూర్తులకు సమర్పించి పూ జలు చేశారు. ఈ ఏడాది మంచి జరగాలని కోరుతూ.. పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు.

***చారకొండలో..***

చార కొండ, మార్చి 30: మం డలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి, చారకొండలో వెంక టేశ్వర స్వామి, కనకదుర్గ, జూపల్లిలో ఆంజనేయస్వామి ఆల యాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం చదివి విని పించారు.

***తిమ్మాజిపేటలో..***

తిమ్మాజిపేట, మార్చి 30: మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. తిమ్మాజిపేటలోని ఆలయంలో మహా లింగార్చన నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవ ణాన్ని విని పించారు. పండగను ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య నిర్వ హించారు.

***వెల్దండలో..***

వెల్దండ, మార్చి 30: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు తన కుటుంబ సభ్యులతో కలిసి ఆల యాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

***పాలెం ఆలయంలో..***

బిజినేపల్లి, మార్చి 30: మండలంలోని పాలెంలో అలివేలుమంగ సమేత వేంక టేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకొని పంచాంగశ్రవణాన్ని అర్చకులు భక్తులకు చదివి విని పించారు. ఈవో రంగారావు, మాజీ ఎంపీపీ శ్రీనివా స్‌గౌడ్, లావ ణ్యనాగరాజు పాల్గొన్నారు.

***పెద్దకొత్తపల్లిలో..***

పెద్దకొత్తపల్లి, మార్చి 30: మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో సాయంత్రం వేద పండితులు పంచాంగ శ్రావణం చదివి వినిపించారు. ప్రజలు కూడా తమ పేర్ల బలం తోపాటు పంటలకు ఈ సంవత్సరం బలం ఉంటుందో తెలుకున్నారు.

***కోడేరులో..***

కోడేరు, మార్చి 30: మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళల్లో ఆయా గ్రామాల్లోని ఆలయా ల్లో పంచంగాలు అర్చకులు వివరించారు. కార్యక్రమంలో బద్దుల శేఖర్‌యాదవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



నాగకర్నూల్‌లో పంచాంగం వింటున్న భక్తులు

***వంగూరులో..***

వంగూరు, మార్చి 30: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఉగాదిని ఘనంగా నిర్వహించారు. షడ్రుచులతో కూడిన పచ్చడిని ప్రతి ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులు సేవించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో ఆలయాల వద్ద పంచాంగ పఠనం చేశారు. కార్య క్రమంలో మండల ప్రజలు పాల్గొన్నారు.

***ఊర్కొండలో..***

ఊర్కొండ, మార్చి 30: మండలంలోని బొమ్మరా జుపల్లి సమీపంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ఉగాది పండగ సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

***అచ్చంపేటలో..***

అచ్చంపేటటౌన్, మార్చి 30: నియోజక వర్గంలోని పలు ఆలయాల్లో పంచాంగం శ్రవణం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయ అర్చకుల ఉపన్యాసాన్ని విన్నారు. పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో ఆలయ అర్చకులు పంచాంగం చదివి విని పించారు. రాఘవేందర్, వెంకటేశ్, బాలాజి, గౌరి శంకర్, సతీశ్ కుమార్, కటకం ప్రకాశ్, బాదం రాజశేఖర్ పాల్గొన్నారు.

***అమ్రాబాద్‌లో***

అమ్రా బాద్, మార్చి 30: తెలుగు సంవత్సరాది విశ్వానామ సంవత్సర పంచాంగ శ్రవ ణాన్ని ఆది వారం స్థానిక కోదండరామాలయంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవను పుర వీధులలో తిప్పారు. అనంతరం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్య క్రమంలో గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో..



అమ్రాబాద్‌లో సీతారామసమేత పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అచ్చంపేటలో పంచాంగం శ్రవణం చేస్తున్న ఆలయ అర్చకులు

## రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగ ర్‌కర్నూల్, మార్చి 30: పవిత్ర రంజాన్ మాసం ముగిసిన శుభవేళ ముస్లింలకు కలెక్టర్ బదావత్ సంతోశ్ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలు రంజా న్‌ను ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు. సోమవారం పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఈ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతివ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమ మూర్తిగా మార్పు చెందు తారని, ఈ మాసంలో ఆధ్యాత్మిక ఆరాధనతో అను బంధం మరింత బలపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కల్వకుర్తి, మార్చి 30: షియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆది వారం రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మగ్బూల్, షానవా జ్‌ఖాన్, ఆయూబ్, నిరంజన్ పాషా, ఇంతియాజ్, ఏజాస్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం, కారు ఢీ: ఇద్దరికి గాయాలు

నాగర్‌క ర్నూల్ రూరల్, మార్చి 30: జిల్లాకేంద్రం కొల్లా పుర్ చౌరస్తాలోని ఎస్పీ కార్యాలయం సమీపంలో ఆదివారం డీసీఎం, కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ గాయాల య్యాయి. గాయాలపాలైన వారిని వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తర లించారు. గాయపడిన వారిలో ఒకరు తెలకపల్లి మండలం గౌతంపల్లికి చెందిన యాదిరెడ్డి మాజీసర్పం చ్‌గా సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




రోడ్డు ప్రమాదంలో నుజ్జయిన కారు

## నేడు ఈద్-ఉల్-ఫీతర్

- ముస్తాబైన దర్గాలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 30: ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. ఆదివారం సాయంత్రం నెలవంక కన్పించడంతో సోమవారం ఈద్-ఉల్-ఫీతర్ జరుపుకోవాలని హైదరాబాద్ జామియా నిజామియా అరబిక్ యూనివర్సిటీ ద్వారా ప్రకటనను జారీ చేశారు. దీంతో సోమవారం ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

***నాగర్‌కర్నూల్‌లో ముస్తాబైన ఈద్గా..***

జిల్లాకేంద్రంలోని శ్రీపురం రోడ్డు సమీపంలో ఈద్గా వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి ఏడాది లాగే ఈద్-ఉల్-ఫీతర్ ప్రత్యేక నమాజ్ కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈద్గాలో పెండాల్స్‌తోపాటు సౌండ్ సిస్టం పారిశుద్ధ్య పనులతోపాటు పెయింటింగ్ వంటి పనులన్నీ మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు ఆధ్వర్యంలో చేపట్టారు. సకాలంలో ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక నమాజ్ గావించాలని జామా మసీద్ షాహీ ఇమామ్ అబ్దుల్ హక్ తెలి పారు.



శ్రీపురం రోడ్డులో ముస్తాబైన ఈద్గాలు

## మూకుమ్మడిగా అడ్డుకుంటాం..

- దుందుభీ వాగులో ఇసుక తరలింపుపై జాజాల గ్రామస్తులు
- తమ బోర్లు ఎండిపోతాయని మండిపాటు



దళారులు వేసిన రోడ్డుపై మాట్లాడుతున్న రైతులు

వంగూరు, మార్చి 30: మండలంలోని పోతారెడ్డిపల్లి, జాజాల శివారులోని దుందుబీ వాగు నుంచి ఇసుకను అనుమ తుల పేరుతో తరలించేందుకు దళారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, వాటిని అధికారులు అడ్డుకోక పోతే మూకుమ్మడిగా అడ్డుకుం టామని మండలంలోని జాజాల రైతులు హెచ్చరించారు. ఆదివారం జాజాల రైతులు సంబం ధిత ప్రదేశానికి చేరుకుని సమా వేశమ య్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఓ పెద్ద మోతుబరి రైతు అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై తన పట్టాపొలం పేరుతో దుందుభీ వాగులోని ఇసుకను కొల్ల గొట్టేందుకు ఏర్పాటు చేశారన్నారు. ఆ రైతు అధికార పార్టీ నేతల వద్ద ముడుపులు పొంది వారికి రాజబాట ఏర్పాటు చేసినట్లు మండిపడ్డారు. గతంలో ఈ ప్రాంతంలో ఇసుకను తీయొద్దని కోర్టు స్టే ఇచ్చిందన్నారు. దాన్ని ధిక్కరించి వారు ఇసుకను తర లించే ప్రయత్నం చేయడం దారు ణమన్నారు. ఇక్కడ నుంచి ఇసుకను తరలిస్తే రైతుల వ్యవ సాయ బోర్లు ఎండిపో తాయని పంటలు పండే పరిస్థితి ఉండదన్నారు. మండల రెవెన్యూ, పోలీస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దళారులు రైతులను బెదిరిం పులకు గుర్తి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేము అందరికీ ముడుపులు అందించామని మీరు ఏం చేస్తారని బెదిరిం పులకు దిగుతున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతం నుంచి ఇసుక తరలిం పును ఆపకపోతే గ్రామస్తులందరం ఆందో ళన చేప డతామని రైతులు హెచ్చరించారు. కొండల్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, సైదులు, నరేందర్‌రెడ్డి, బాల స్వామి, చిన్నయ్య, ఆంజనేయులు, కాశన్న, పరశురాములు, అశోక్, జానీపా షాతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో 45వ ర్యాంక్ సాధించిన సాహితీ

కల్వకుర్తి రూరల్, మార్చి 30: ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎం. సాహితి 45వ ర్యాంక్ సాధించింది. పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాల రాజ్యలత ఇంటి వద్ద ఉంటూ గ్రూప్ పరీక్షలు ప్రిపేర్ అయి మల్టిజోన్9లో 484.5 మార్కులతో 45వ ర్యాంకు సాధించింది. సాహితి 45వ ర్యాంకు సాధించడంపై ఆమె కాలనీవాసులు సాహితిని అభినందించారు.

## శంకుస్థాపనలకే పరిమితం..

- నాలుగు నెలలైనా ప్రారంభించని రోడ్డు పనులు
- అధ్వాన రహదారులతో ప్రయాణికుల అవస్థలు



వంకమూతితండాకు వెళ్లే దారి ఇలా..

అచ్చంపేట రూరల్, మార్చి 30 : పంచాయతీ పాలక వర్గాల గడువు ముగిసిన 13నెలలు దాటగా అప్పటినుంచి పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనే కొన సాగుతున్నది. గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధిశాఖ మంత్రి సీతక్క మండలంలోని ఐనోల్ నుంచి కన్య తండా వరకు బీటీ రోడ్డు సీఆ ర్‌ఆర్ నిధుల నుంచి రూ.1.50 లక్షల వ్యయంతో నిర్మిం చేదుకు శంకు స్థాపన చేసి, నాలుగునెలలు గడిచినా బీటీ రోడ్డు నిర్మాణ పనులను మాత్రం ప్రారంభించ లేదు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. మార్చి నెలకారు కావడం బీటీ రోడ్డు పనులను ప్రారంభించక పోవడంతో మంజూరైన నిధులు కూడా వెనక్కి వెళ్లే ప్రమాదముందని తండావా సులు మదనపడుతున్నారు. అదేవిధం గా మండలంలోని చందా పుర్ నుంచి హాజీ పుర్ వెళ్లే మట్టి రోడ్డు కూడా ప్రయాణించడానికి ఇబ్బందికరంగా ఉంది. మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలోని వంక మూతితండా లింక్ మట్టి రోడ్డు అధ్వానంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రావడంతో గడువులోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వ హించకుండా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకానీ హామీలను అమలు చేయకపోవడంతో స్థానిక సంస్థల్లో ఓటర్లు విజ్ఞతతో పల్లెల్లో మొట్టికాయలు వేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో ఎన్నికలను నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకా రం చుట్టింది. ఇప్పటికైనా ఎన్నికలను సకాలంలో నిర్వహించి పాలకమండళ్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరు తున్నారు.



బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన దృశ్యం (ఫైల్)

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యూత్ సభ్యులు

బిజినేపల్లి, మార్చి 30: మండలంలోని మహదేవుని పేటలో ఆది వారం మహదేవ్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి దృష్ట్యా బాటసారులకు దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని ఉపయో గించుకో వాలని యూత్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సభ్యులు

బల్మూరు, మార్చి 30: మండలంలోని అనంతవరంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భూమిపూజ చేశారు. రానున్న రోజుల్లో అతి త్వరగా స్వామివివేకానంద విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు దాతలు, గ్రామస్తులు ముందుకు సహకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీను, నరేశ్, రమేశ్, పరమేశ్, పవన్, సాయి, బాలకృష్ణ, దశరథ్ ఉన్నారు.

## ఘనంగా పుస్కకావిష్కరణ

అచ్చంపేటటౌన్, మార్చి 30: అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో పుస్కకావిష్కరణను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30మంది కవులు తమ స్వయంగా రచించిన కవితలను పాటలను వినిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ బంధం బాల్‌నారాయణ రచించిన పుస్తకాన్ని కవి వేంకటేశ్వర శర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాషా పండితులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## దుబ్బ తాండలో అన్నదానం

వెల్దండ, మార్చి 30: మండలంలోని పోచమ్మగడ్డతంలో తుల్జాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం లింగామసంద్ మఠం మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ఊరేగిం పు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. జర్పుల బ్రదర్స్ నానక్‌రాం, ఫకీరానాయక్, ఉమాపతి, అమర్ సింగ్, శంకర్, సీఐ హన్మంత్, డాక్టర్ శివరాం, డాక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీకి ఎంపికైన అభ్యర్థులకు అభినందన

కల్వకుర్తి, మార్చి 30: ఉప్పల చారిటబుల్ సహకారంతో ఆర్మీ అకాడమీలో శిక్షణ పొంది ఇండియన్ ఆర్మీకి ఎంపికైన ఐదుమంది యువకులను ఆది వారం ట్రస్ట్ అధినేత, బీఆ ర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ అభినందించారు. తాము ఇండియన్ ఆర్మీకి ఎంపిక కావడానికి సహకరించిన ఉప్పల వెంక టేశ్‌కు కృతజ్ఞతలు చెప్పిన ఐదుగురు యువకులు వెంకటేశ్‌కు సన్మానం చేశారు.



వెంకటేశ్‌ను సన్మానం చేస్తున్న యువకులు